# SSC PUBLIC EXAMS - TELANGANA STATE
## MODEL PAPER-I

**Sub :** తెలుగు ప్రథమభాష **CLASS : X** **PAPER-II**

**Time : 2.45 Hours** **Max. Marks : 40**

సూచనలు :

1. మొదటి 15ని॥లు ప్రశ్నాపత్రం చదవండి. అర్థం చేసుకోండి. మిగతా 2.30ని॥ల సమయంలో జవాబులు రాయండి.
2. అన్ని ప్రశ్నలకు జవాబులను, జవాబు పత్రంలోనే వ్రాయండి.

## Part-A

**II. అవగాహన-ప్రతిస్పందన (చదవడం-అవగాహన చేసుకోవడం) (20 మార్కులు)**

**అ) కింది పేరాను చదవండి. ప్రశ్నలకు జవాబులు రాయండి.** **5x1=5**

రామలక్ష్మణ భరత శత్రుఘ్నులు శుక్లపక్ష చంద్రుడిలా పెరుగుతున్నారు. వేదశాస్త్రాలనీభ్యసించారు. ధనుర్విద్యలో నైపుణ్యం సంపాధించారు. విజ్ఞానఖనులయ్యాలరు. సద్గుణాలను ఆటపట్టినారు. ఉత్తమ విద్యార్థులకు ఉండవలసిన లక్షణాలివి. రాముడు ఎప్పుడూ తల్లిదండ్రుల సేవలో నిమగ్నమయ్యేవాడు. చిన్ననాటి నుంచి అన్నసేవే మిన్నగా భావించేవాడు. లక్ష్మణుడు. ఇతడు రాముడికి బహి:ప్రాణం రామలక్ష్మణ భరత శత్రుఘ్నులు అన్యోన్య ప్రేమాభిమానాలు కలవారు.

1. రామలక్ష్మణ భరత శత్రుఘ్నులు ఎలా ఉండేవారు?
2. "వేదశాస్త్రాలను అభ్యసించారు" దీనిలో సమాస పదం ఏది?
3. రాజకుమారులను శుక్లపక్ష చంద్రునితో ఎందుకు పోల్చారు?
4. ఈ పేరాను బట్టి రామ,లక్ష్మణ,భరత,శత్రుఘ్నులకు ఎవరిని సేవించటం అలవాటు?
5. ఈ పేరాకు తగిన శీర్షికను నిర్ణయించండి?

**ఆ) కింది పేరాను చదవండి. ప్రశ్నలు తయారు చేయండి.** **5x1=5**

తెలంగాణను పాలించిన రాజవంశాలలో కాకతీయులు చిరస్మరణీయులు తెలంగాణను పాలించిన రాజవంశాలలో కాకతీయులు ప్రసిద్ధి చెందిన మొదటి రాజు ఇతడు ఆ వంశంవాడైన మహాదేవరాజు కుమారుడు గణపతి దేవుడు క్రీ॥శే॥ 1198 నుండి 1262 వరకు సుదీర్ఘకాలం పాలించాడు. ఆతనికి పుత్ర సంతానం లేనందున కూతురైన రుద్రమదేవి క్రీ॥శే॥ 1262 నుండి 1289 వరకు పాలించింది. మొదటి మహిళా చక్రవర్తిగా రుద్రమదేవి పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలిచింది. రుద్రమదేవి ప్రజలను కన్న బిడ్డలవలె చూసుకునేది. దానధర్మాలు ,చేసేది. ఈమె పాలనలో వర్తకం, వ్యవసాయం అభివృద్ధి చెందాయి.

6.

7.

8.

9.

10.

**ఇ) కింది ఏదైన ఒక పద్యాన్ని పాదభంగం లేకుండా పూరించి, ప్రతిపదార్థం రాయండి.** **1x5=5**

11. కారే రాజులు................................యిక్కాలమున్ భార్గవా!

(లేదా)

సిరిలేకైన విభూషితుండె............................నీతివాచస్పతీ!

**ఈ) కింది పద్యాన్ని చదివి అర్థం చేసుకొని ప్రశ్నలకు సమాధానాలు రాయండి. 5x1=5**

పాల మీగడ మించిన పసిడి మనసు
తెలుగు భాషను మించిన తీపి పలుకు
పౌరుషంబుగ పులిపిల్లా తీరు నలరు
తెలుగు బిడ్డను గాంచంగ వెలుగు జగము

12. "పసిడి" అంటే అర్థం ఏమిటి?
13. తెలుగు భాష కంటే తీయ్యనిది. ఏది?
14. పౌరుషం కలిగిన జంతువుగా దేనిని పేర్కొన్నారు?
15. లోకానికి వెలుగు నిచ్చేది. ఎవరు?
16. పై పద్యములో దేనిని గురించి గొప్పగా వర్ణించబడింది?

**సృజనాత్మకత-వ్యక్తీకరణ (10 మార్కులు)**

**అ) కింది వానిలో రెండు ప్రశ్నలకు జవాబులు రాయుము. 2x5=10**

17. మీ ఊరిలో జరిగిన బతుకమ్మ పండుగ విశేషాలను గురించి తెల్పుతూ మిత్రునికి లేఖ రాయండి?
18. పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యంపై ఒక వ్యాసాన్ని రాయండి?
19. "గోలకొండ పట్టణం"లోని అందచందాలను వచన రూపంలో రాయండి?

## Part-A

**II. భాషాంశాలు (వ్యాకరణ) (10 మార్కులు)**

**ఆ) కింది వానికి సరైన సమాధానం గుర్తున (అ/ఆ/ఇ/ఈ) బ్రాకెట్లో రాయండి. $20x^1/_2$=10**

1. "భాషాభిమాని" పదంలోని విడదీసిన పదాలను గుర్తించండి. ( )
   అ) భాష+ఆభిమాని ఆ) భాస+అభిమాని ఇ) భాష+అభిమాని ఈ) భాషా+ఆభిమాని
2. "బాల్యోపచారములు" ఏ సంధి పదమో గుర్తించుము. ( )
   అ) వృద్ధి సంధి ఆ) గుణసంధి ఇ) యణాదేశసంధి ఈ) ఉకారసంధి
3. ఇ,ఉ.ఋులకు అసవర్ణాచ్చు పరమైతే య,వ,ర,లు ఆవేశమవుతాయి. ( )
   అ) సవర్ణదీర్ఘసంధి ఆ) వృద్ధిసంధి ఇ) గుణసంధి ఈ) యణాసంధి
4. "కొత్తబాట" అనేది ఏ సమాసానికి చెందినది. ( )
   అ) ద్వంద్వసమాసం ఆ)రూపకసమాసం
   ఇ) విశేషణపూర్వపదకర్మదారయంసమాసం ఈ) ద్విగు సమాసం
5. "దేవనది" కి సరైన విగ్రహ వాక్యాన్ని రాయండి. ( )
   అ) దేవతల కొరకు నది ఆ) దేవతల యొక్క నది
   ఇ) దేవతలదైన నది ఈ) దేవత నది
6. "కమలాక్షు నర్చించు కరములు కరములు" ఇందులో అలంకారం ఏది? ( )
   అ) ఛేకానుప్రాస ఆ) లాటానుప్రాస ఇ) యమకం ఈ) వృత్యానుప్రాస
7. ఛేకానుప్రాస అలంకార లక్షణం........ ( )
   అ) ఒకే అక్షరం పదం అనేక సార్లు రావడం ఆ) ఒకే పదం పాదాంతంలో రావడం
   ఇ) హల్లుల జంట అర్థభేదంతో రావడం ఈ) పదాలు తిరిగి తిరిగి రావడం

8. ఒక సూర్య గణం, రెండు ఇంద్రగణాలు, రెండు సూర్య గణాలుండే పద్యపాదం ఏది? ( )
అ) ఆటవెలది ఆ) తటగీతి ఇ) కందం ఈ) సీసం
9. "ఈ మంటలు ప్రళయాగ్నిలాగా దిక్కులన్నీ కప్పేస్తున్నాయి" లో అలంకారం. ( )
అ) అతిశయోక్తి ఆ) ఉపమా ఇ) రూపకం ఈ) ఉత్ప్రేక్ష
10. "తేట గీతి" పద్య గణాలు గుర్తించుము. ( )
అ) మొదటి ఒక ఇంద్రగణం, తర్వాత రెండు సూర్య గణాలు చివర ఒక ఇంద్రగణం.
ఆ) మొదటి ఒక సూర్యగణం తర్వాత మూడు ఇంద్రగణాలు, చివర ఒక సూర్య గ్రహణం
ఇ) మొదటి ఒక సూర్యగణం తర్వాత రెండు ఇంద్రగణాలు, చివర ఒక సూర్య గ్రణం.
ఈ) ప్రతి పాదంలో వరుసగా మూడు సూర్య గణాలు, తర్వాత రెండు ఇంద్రగణాలు.
11. "14" వ అక్షరం యతిస్థానం గాల పద్యమేది? ( )
అ) ఉత్పలమా ఆ) చంపకమాల ఇ) మత్తభం ఈ) శార్ధూలం
12. "నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను" అన్నాడు. శ్రీనివాస్ (పరోక్షక ధనం గుర్తించుము)
అ) నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నానని శ్రీనివాస్ అన్నాడు. ఆ) తాను తన దేశాన్ని ప్రేమిస్తున్నానని శ్రీనివాస్ అన్నాడు.
ఇ) తాను దేశాన్ని ప్రేమిస్తున్నానని అన్నాడు శ్రీనివాస్. ఈ) నా దేశాన్ని నేను ప్రేమిస్తున్న అన్నాడు శ్రీనివాస్.
13. ఉపమేయ ఉపమానాలకు భేదంలేనట్లు వర్ణించే అలంకారం. ( )
అ) ఉపమ ఆ) ఉత్రక్ష ఇ) రూకం ఈ) అతిశయోక్తి
14. భ,ర,న,భ,భ,ర,వ అనే గణాలు ఏ పద్యపాదానికి చెందినవి. ( )
అ) శార్ధూలం ఆ) మత్తేభం ఇ) ఉత్పలమాల ఈ) చంపకమాల
15. సూర్య గణానికి ఉదాహరణ. ( )
అ) () ఆ) () ఇ) () ఈ) ()
16. భానుప్రకాశ్ విద్యార్థులను ఉత్తేజపరిచారు. (కర్మణి వాక్యం రాయండి) ( )
అ) విద్యార్థులు ఉత్తేజపడుతున్నారు భానుప్రకాష్ చేత. ఆ) విద్యార్థులు భానుప్రకాష్ వల్ల ఉత్తేజపడుతున్నారు.
ఇ) భానుప్రకాష్ చేత విద్యార్థులు ఉత్తేజపడ్డారు. ఈ) భానుప్రకాష్ విద్యార్థులను ఉత్తేజింపజేస్తున్నాడు.
17. తెలుగులోనే రాయండని, తెలుగే మాట్లాడండని సుభాష్ అన్నారు. (ప్రత్యక్ష కథనం రాయండి)
అ) 'తెలుగులో మాట్లాడుతూ, తెలుగులో రాయండి' అని సుభాష్ అన్నారు.
ఆ) 'తెలుగులోనే రాయండి, తెలుగే మాట్లాడండి' అని సుభాష్ అన్నారు.
ఇ) 'తెలుగులో మాట్లాడాలి' తెలుగులో రాయాలి" అని సుభాష్ అన్నారు.
ఈ) సుభాష్ "తెలుగులో మాట్లాడండి" తెలుగులోనే రాయండి' అని చెబుతున్నారు.
18. ముఖ్యమంత్రిగారు మంచిగా నిర్ణయం తీసుకున్నారు (కర్తరి వాక్యంలోకి మార్చండి)
అ) మంచి నిర్ణయం ముఖ్యమంత్రి గారు తీసుకున్నారు.
ఆ) ముఖ్యమంత్రి నిర్ణయం మంచిగా తీసుకున్నారు.
ఇ) ముఖ్యమంత్రి నిర్ణయం మంచిది ఈ) ముఖ్యమంత్రిగారు మంచి నిర్ణయం తీసుకున్నారు.
19. నాయకుడంటే మార్గాన్ని చూపించి, నడిపించేవాడు. (సంయుక్త వాక్యాంలోకి మార్చండి)
అ) నాయకుడంటే మార్గాన్ని చూచించేవాడు. మార్గంలో నడిపించే వాడు.
ఆ) నాయకుడంటే మార్గాన్ని చూపిస్తూ నడిపించే వాడు.
ఇ) నాయకుడంటే మార్గాన్ని చూపించడమేకాదు నడిపిస్తాడు కూడా.
ఈ) నాయకుడంటే మార్గాన్ని చూపిస్తాడు, నడిపిస్తాడు.
20. "ఎక్కడికి వెళ్ళినా మంచిగా ఉండాలి" (వ్యవహారిక భాషలోకి మార్చండి)
అ) ఎక్కడికెళ్ళినా మంచి గుండాలి. ఆ) యాడికి బోయినా మంచిగుండాలి.
ఇ) ఎక్కడున్నా మంచిగుండాలి. ఈ) యాడికెళ్లే నేమీ బాగుండాలి.